
# జనం పవర్ జర్నలిస్ట్

MSME No. UDYAM-KM-02-0005137

నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 | సంచిక : 08 | సీఈవో: తుడుం పద్మావతి | ఎడిటర్ : తుడుం జితేందర్ | పేజీలు : 06 | మంగళవారం 24-08-2026









కొండా సురేఖ అంశం

## క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుంది

సీఎం రేవంత్



నేడు పాలిటెక్నిక్

## కాలేజీల బంద్

- తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్
- జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన
- నేడు రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు
- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

2



# గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తుంది

సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది : సీఎం రేవంత్ రెడ్డి
- తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై కేంద్రంపై మండిపడ్డ రేవంత్
- కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని అడ్డుకోలేరని వ్యాఖ్య
- మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని సీఎం ఆగ్రహం

2

జనం పవర్ జర్నలిస్టు,హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్రం తనను అడ్డుకున్నా, తన లక్ష్యాన్ని మాత్రం అడ్డుకోలేరని అన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తామన్నారు. తన విదేశీ పర్యటనలో ఎలాంటి గోప్యతా లేదని, మొత్తం షెడ్యూల్‌ను



సురేఖ చేరికపై 2

## పార్టీదే నిర్ణయం

బీజేపీలో కొండా సురేఖ చేరికపై పార్టీదే నిర్ణయం: డీకే అరుణ

కొండా సురేఖ చేరికపై పార్టీదే తుది నిర్ణయమన్న డీకే అరుణ

పవన్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ కోరినట్లు వెల్లడి

బీజేపీ ఎంపీలంతా కలిసే ఉన్నారని స్పష్టీకరణ

ఆగస్టు సంక్షోభం కాంగ్రెస్‌కే ఉందంటూ విమర్శ

రేవంత్ అమెరికా పర్యటనపై కూడా డీకే అరుణ స్పందన

జనం పవర్ జర్నలిస్టు,హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ భవిష్యత్‌పై చర్చ జరుగుతున్న వేళ, ఆమె బీజేపీలో చేరతారన్న ఊహాగానాలపై ఎంపీ డీకే అరుణ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖను పార్టీలోకి తీసుకోవాలా? వద్దా? అనేది బీజేపీ నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. మీడియాతో

నాకు తెలుగు 2

## అర్థమవుతుంది

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ముసునూరులో పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని ఆవిష్కరించిన రాధాకృష్ణన్

---

పాక్ ఆర్మీ చీఫ్‌పై

# మౌలానా ఫైర్..

1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై జేయూఐఎఫ్ నేత
- ఫజ్లుర్ రెహ్మాన్ ఆగ్రహం 1971 యుద్ధ ఓటమిని ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులపై హెచ్చరిక
- నిరంతర అణచివేత కొత్త భౌగోళిక సరిహద్దులకు దారితీస్తుందని వ్యాఖ్య
- ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే సైన్యం సంబరాలు చేసుకోవడం సరికాదన్న మౌలానా

2



జనం పవర్ జర్నలిస్టు,డెస్క్

పాకిస్థాన్ సైన్యంపై ఆ దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం (జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, ప్రస్తుత



రిజిస్ట్రేషన్ 2

## సాధ్యం కాదు


- ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే సాధ్యం కాదు : మంత్రి పొంగులేటి
- 22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలో ఉన్న వివరాలు అప్‌లోడ్ చేశామన్న మంత్రి పొంగులేటి
- స్లాట్లు బుక్ చేసి రిజిస్ట్రేషన్ కాకపోతే వారంలో ఖాతాలో జమ చేస్తామని వెల్లడి

# రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం: సీఎం చంద్రబాబు

- దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ

2



జనం పవర్ జర్నలిస్టు,డెస్క్

వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# నాపై నిఘా పెట్టారు..

సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాలతో తనపై నిఘా పెట్టారని అర్వింద్ ఆరోపణ

ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి

డీజీపీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్

పోలీసులు రాజ్యాంగానికా, సీఎం కుటుంబానికా జవాబుదారీ అని ప్రశ్న

2



జనం పవర్ జర్నలిస్టు,హైదరాబాద్

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు, ఒక ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'

భారత సంప్రదాయాలను

# అవమానిస్తున్నారు

- 'భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?'
- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

2



జనం పవర్ జర్నలిస్టు,డెస్క్

కాంగ్రెస్ ఎంపీ,లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో కీలక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రాహుల్, ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు భారత సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని పదేపదే కించపరుస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతిపై రాహుల్ ఇటీవల

## నేడు పాలిటెక్నిక్
# కాలేజీల బంద్

మొదటి పేజీ రువాయి

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడుమంగళవారం) రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది.పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా నేడు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపునిచ్చింది.

## సురేఖ చేరికపై
# పార్టీదే నిర్ణయం

మొదటి పేజీ రువాయి

చిట్‌చాట్‌లో మాట్లాడిన డీకే అరుణ పలు అంశాలపై స్పందించారు. ఈసారి మహబూబ్‌నగర్ స్థానికులకే ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అన్ని ఎన్నికల్లో పనిచేసిన పవన్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలని పార్టీని కోరినట్లు చెప్పారు.బీజేపీ జాతీయ నూతన కమిటీపై స్పందిస్తూ, ఒక బాధ్యత నుంచి తొలగిస్తే అంతకంటే మంచి బాధ్యత ఇస్తారేమోనని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ మంత్రి అయిన తర్వాత పార్టీ బాధ్యతలు ఉండవని, తాను ఎంపీ అయిన తర్వాత సమయం లేక కర్ణాటక ఇన్‌ఛార్జి బాధ్యతలను వదిలేశానని తెలిపారు.తెలంగాణ బీజేపీ ఎంపీలందరూ ఐక్యంగానే ఉన్నారని డీకే అరుణ స్పష్టం చేశారు. ఆగస్టు సంక్షోభం కాంగ్రెస్‌కే ఉందని, ఎవరిని గద్దె దించి ఎవరిని నియమిస్తారో చూడాలని వ్యాఖ్యానించారు.రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై ఆంక్షల అంశంపైనా ఆమె స్పందించారు. రేవంత్‌రెడ్డికి అన్ని విషయాలు తెలుసని, పాస్‌పోర్టుకు కూడా క్లియరెన్స్ అవసరమని పేర్కొన్నారు.

## గుజరాత్ నాయకత్వం
# కుట్ర చేస్తోంది

మొదటి పేజీ రువాయి

విదేశాంగశాఖ ముందుంచామన్నారు. లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్రం, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**4 కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం**

తెలంగాణ ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడమనేది 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ప్రధాని మోదీ ఇప్పటికే ఎన్నో దేశాల్లో పర్యటించారని, ఆయన సొంత రాష్ట్ర సీఎం కూడా ఎన్నో దేశాల్లో పర్యటించారన్నారని రేవంత్ రెడ్డి అన్నారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి తమకు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు ఎన్నో సంస్థలు ఆసక్తి చూపించాయని వివరించారు. మన యూనివర్సిటీలతో ఒప్పందానికి విదేశీ వర్సిటీలు ఆసక్తి చూపాయన్నారు. ప్రఖ్యాత వర్సిటీలతో ఎంవోయూలు చేసుకునేందుకే తాను అమెరికా పర్యటన తలపెట్టినట్లుగా వివరించారు. విదేశీ వర్సిటీలు మన వద్దకు వస్తే, మన విద్యార్థులు అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఉండదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారు**

ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. భారత్?కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్ రాష్ట్రానికే రావాలని చూస్తున్నారన్నారని ఆరోపించారు. తన పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు. యూకే, యూఎస్ పర్యటనకు ఒకే తరహా వివరాలిచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనను మాత్రం ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రాజకీయ కారణంతోనే అనుమతి ఇవ్వటం లేదని విదేశాంగశాఖ బదులిచ్చిందన్నారు. అసలు రాజకీయ కారణం అంటే ఏమిటి? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను తెలంగాణ సీఎం, కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావటమే రాజకీయ కారణమా అని ప్రశ్నించారు.

**కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు**

కేంద్రంలో ఉన్న కొందరు బీజేపీ నేతలు తన అధికార పర్యటనపై అవాస్తవాలు చెప్పి కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. విదేశీ పర్యటనకు దరఖాస్తు చేసినప్పుడు అన్ని విషయాలు స్పష్టంగా పేర్కొన్నామన్నారు. అమెరికాలో ప్రఖ్యాత వర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని చెప్పామన్నారు. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నామని విదేశాంగ శాఖ బదులిచ్చిందని తెలిపారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌పై
# మౌలానా ఫైర్..

మొదటి పేజీ రువాయి

ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు.పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు.1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. “మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు” అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు.భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

## భారత సంప్రదాయాలను
# అవమానిస్తున్నారు

మొదటి పేజీ రువాయి

మహారాష్ట్రలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్ లోని రాయ్?బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు**

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

**జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన**

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. ‘రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేఠీ, రాయ్‌బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది’ అని యోగి ఆరోపించారు.ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

## కొండా సురేఖ అంశం క్రమశిక్షణ
# కమిటీ పరిశీలిస్తుంది
## సీఎం రేవంత్

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు 24: మంత్రి కొండా సురేఖ అంశం క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందేనని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా సురేఖ అంశంపై స్పందించారు. అధిష్ఠానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని పేర్కొన్నారు.అంతర్గత వ్యవహారాలపై మాట్లాడనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఊహాజనిత కథనాలపై స్పందించనని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. ఈ సమావేశంలో తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దురుద్దేశపూర్వకంగానే తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని తెలిపారు.మరో వైపు మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా గీసుకొండలో ఆమె అభిమానులు వేడుకలు నిర్వహించారు. దీనికి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి.దీనిపై క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. దాంతో ఆ కమిటీకి కొండా సురేఖ వరుసగా రెండు లేఖలు రాశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం క్రమశిక్షణ కమిటీ చూస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

మొదటి పేజీ రువాయి

దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన ‘గొర్మే పాప్‌కార్నికా’ సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గొర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గొర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం” అని ప్రశంసించారు. గొర్మే సంస్థ చూపిన ‘అవుట్ ఆఫ్ బాక్స్’ ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సాధ్యం కాదు

మొదటి పేజీ రువాయి

22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆగిన వాటిని 24 గంటల్లో క్లియర్ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే సాధ్యం కాదన్నారు. మేడ్చల్?లోని భూధాన్? భూముల్లో వాటిని తిరస్కరించామని వెల్లడించారు. స్లాట్లు బుక్? చేసి రిజిస్ట్రేషన్ కాకపోతే వారంలో ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఈనెల 18 నుంచి టోల్?ఫ్రీ నంబర్?కు 1162 కాల్స్ వచ్చాయని, వాటిని జిల్లాల వారిగా పంపించినట్లుగా పొంగులేటి తెలిపారు. ప్రైవేటు ఆస్తులవి కాకుండా ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ అశంపై ప్రతి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. 22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలోని ఉన్న వివరాలు అప్?లోడ్ చేశామని పొంగులేటి తెలిపారు.ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ సాధ్యం కాదు : ప్రభుత్వ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాలని చూస్తే సాధ్యం కాదని వివరించారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో సీఎస్?7,14కు సంబంధించిన వివాదాలు ఉన్నాయని, భూములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదం ఉందన్నారు. సీఎస్? 7, 14కు సంబంధించి గతంలో రేవంత్ రెడ్డి పోరాడారని పొంగులేటి గుర్తుచేశారు. 22ఏకి సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆగిన వాటిలో 24 గంటల్లో క్లియర్ చేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా ఒకటి రెండు ఆగిపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్లు చేయాలని లేఖలు రాస్తున్నారన్నారు. నిందితులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించామని ఆయన వెల్లడించారు.


# నాపై నిఘా పెట్టారు..

మొదటి పేజీ రువాయి

వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ఉద్దేశించి ఆయన ఒక పోస్ట్ చేశారు.“డీజీపీ సీవీ ఆనంద్ గారూ, మీరు నాకు దశాబ్దాలుగా తెలుసు. మిమ్మల్ని ఎప్పుడూ ఒక సమర్థవంతమైన అధికారిగానే పరిగణించాను. అయితే, ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాల మేరకు ఒక ఏసీపీ స్థాయి అధికారికి నా కదలికలను పర్యవేక్షించే బాధ్యతను అప్పగించినట్లు నా దృష్టికి వచ్చింది” అని అర్వింద్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన పోలీసుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “తెలంగాణ పోలీసులు రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార యంత్రాంగానికి లోబడి పనిచేస్తారా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటారా? అనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రాథమిక ప్రశ్న” అని ఆయన నిలదీశారు. పోలీసులు కేవలం చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ఏ రాజకీయ కుటుంబానికీ కాదని తాను ఆశిస్తున్నట్లు అర్వింద్ స్పష్టం చేశారు.

## నాకు తెలుగు
# అర్థమవుతుంది

మొదటి పేజీ రువాయి



ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సీఎం చంద్రబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించి సభలోని వారిని అలరించారు. తనకు తెలుగు అర్థమవుతుందని.. కానీ స్పష్టంగా మాట్లాడలేనని చెప్పారు.మన దేశంలో జనవరి 14న సంక్రాంతి పంటల పండుగను విభిన్న పేర్లతో కలిసికట్టుగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణల్లో సంక్రాంతిగా, తమిళనాడులో పొంగల్‌గా, పంజాబ్‌లో లోహ్రీగా, అసోంలో బిహూగా పిలుచుకుంటామని గుర్తుచేశారు.దేశంలో 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులు దాదాపు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను పండించడం అభినందనీయమన్నారు. అమెరికా నుంచి పాప్‌కార్న్ దిగుమతి చేసుకోవడం మానేసి, మనమే అక్కడికి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. డ్రోన్లను రైతులకు అద్దెకు ఇచ్చే పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1,200 కోట్లను మహిళా సంఘాలకు కేటాయించిందని వివరించారు. మహానది నుంచి కావేరి నది వరకు నదుల అనుసంధానం కేవలం కలగానే మిగిలిపోదని, కొంత సమయం పట్టినా భవిష్యత్తులో తప్పకుండా వాస్తవ రూపం దాలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే..

**బాధితులకు భరోసా కల్పించిన రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 24,**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్వయంగా హాజరై,వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ ప్రతి ఫిర్యాదును పరిశీలించి, బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిగణనలోకి తీసుకుని,సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో మాట్లాడారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సీపీ తెలిపారు.ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని,ఎటువంటి ఆలస్యం లేకుండా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అటో డ్రైవర్ల శాంతియుత నిరసన

**ఇచ్చిన హామీలను నేరవేర్చి ఆదుకోవాలని డిమాండ్**

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 24):**

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నార్నూర్ మండలంలో హెచ్‌కేజీఎన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆటోల బంద్ నిర్వాహించారు. ఈ సందర్భంగా అటో యూనియన్ అధ్యక్షుడు ఫెరోజ్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ చోటు మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.12 వేల జీవనభృతి, ఆటోనగర్ల ఏర్పాటు వంటి పలు హామీలు ఇచ్చిందన్నారు. అయితే ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నష్టపరిహారం, నెలకు రూ.12 వేల జీవనభృతి, రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపు, ప్రత్యేక భీమా, అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ ట్యాక్సీలపై నిషేధం, రైల్వే స్టేషన్లు--బస్టాండ్ల వద్ద అధికారిక ఆటో పార్కింగ్ స్థలాల ఏర్పాటు వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.



# చిత్తడిగా గంగాపూర్-తాడిహత్నూర్ రహదారి

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 24):**

నార్నూర్ మండలంలోని గంగాపూర్ నుంచి తాడిహత్నూర్ గ్రామానికి వెళ్లే రహదారి వర్షానికి చిత్తడిగా మారింది. రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలిపెట్టడంతో వర్షానికి రోడ్డు తరుచుగా చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తోంది. అధికారులు స్పందించి త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ వాహనదారులు, రాకపోకలు కోరుతున్నారు.

# దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24,**

మంచిర్యాల జిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఝాన్సీ స్వయం సహాయక సంఘం సభ్యులు తమ సంఘంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ మక్బూల్ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్ వాసులు తమ కాలనీలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొండగొర్ల చంద్రశేఖర్ తమకు కన్నేపల్లి మండలం పోలంపల్లి శివారులో గల భూమి ఆన్ లైన్ లో ఇతరుల పేరిట నమోదు అయిందని, ఈ పొరపాటున సవరించి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఊత్కూర్ కు చెందిన తనుగుల సందీప్ కుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేదలమని, తమకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని భగత్ సింగ్ నగర్ టు చెందిన ఎం.ప్రభావతి తనకు కొంత స్థలం ఉందని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం ముల్కలపేట గ్రామానికి చెందిన తగరం పరంజ్యోతి తమ భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు బాపు తమ ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని, భూమి కాగితాలు, ఖరీదైన వస్తువులు, మంచాలు, బట్టలు పూర్తిగా కాలిపోయాయని, తమ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా హమాలీల బతుకులు మారలేదు

**సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హక్కులు కల్పించాలి.. కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీల ధర్నా**






**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24,**

మంచిర్యాల:హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి సమగ్ర సంక్షేమం కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట హమాలీలు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోమాస ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా హమాలీ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలీల కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే కార్మికులకు కనీసం రూ.25 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ప్రతి హమాలీకి హెల్త్ కార్డు జారీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 55 సంవత్సరాలు దాటిన హమాలీ కార్మికులకు నెలకు రూ.6 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.హమాలీలందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి, వారిని అసంఘటిత రంగ కార్మికులుగా అధికారికంగా నమోదు చేయాలని కోరారు. సొంత ఇళ్లు లేని హమాలీలకు ఇందిరమ్మ ఇళు ,,, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పని ప్రదేశాల్లో కార్మికుల కనీస అవసరాల కోసం మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్లు, ప్రథమ చికిత్స కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లాలో రైస్ మిల్లులు, బజార్లు, ఐకేపీ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలు, గోడౌన్లు, బ్రెడ్ కంపెనీలు, మార్కెట్ యార్డులు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న హమాలీలందరినీ ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రకాష్ కోరారు. హమాలీల హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో జిల్లా వ్యాప్తంగా అన్ని విభాగాల హమాలీ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్‌తో పాటు హమాలీ యూనియన్ నాయకులు సురేందర్, చిన్నయ్య, కొమురయ్య, మల్లేష్, గంగన్న, చందు, మొగిలి, చంద్రయ్య, శ్రీనివాస్, శేఖర్, భీమారావు, రవి, ప్రమోద్, భీమసేను, తిరుపతి, పోషం, నగేష్, కృష్ణమాచారి, రాములు, ప్రేమ్ కుమార్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు సైడింగ్ వేతనాలు చెల్లించాలి

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఆగస్టు 24,**




శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ డివిజన్‌లోని సీహెచ్‌పీ రైల్వే సైడింగ్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెలా 10వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులందరికీ ప్రతినెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, శ్రీరాంపూర్ రైల్వే సైడింగ్‌లో మాత్రం ఆ ఆదేశాలు అమలు కావడం లేదని ఆరోపించారు.రైల్వే సైడింగ్ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించిన నాటి నుంచి ఇప్పటివరకు ఏ నెలలోనూ 10వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించలేదని తెలిపారు. ప్రతి నెలా 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వేతనాలు చెల్లిస్తున్నారని, దీంతో ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న కాంట్రాక్టు కార్మికులు మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సకాలంలో అందక అప్పులు చేసి కుటుంబ అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.అంతేకాకుండా రైల్వే సైడింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ అందించాల్సిన భద్రతా సామగ్రి, రైన్‌కోట్లు కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అందించలేదని యూనియన్ నాయకులు ఆరోపించారు. వర్షాకాలంలో కార్మికులు విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో రైన్‌కోట్లు, అవసరమైన సేఫ్టీ మెటీరియల్ అందించకపోవడం వారి భద్రతకు ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనాల చెల్లింపులో జాప్యం, భద్రతా పరికరాల కొరత వంటి సమస్యలను పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి నెలా 10వ తేదీలోపు వేతనాలు చెల్లించేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు కాతరాజు ప్రభాకర్, నాయకులు వెంకటస్వామి, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన రామగుండం సీపీ

**మీలాద్-ఉన్-నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సూచనలు**





**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24,**

మీలాద్-ఉన్-నబీ (ఈద్-ఎ-మిలాద్) పండుగను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా పండుగను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు,మత పెద్దలతో సీపీ చర్చించారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.జూలూసులు, ర్యాలీలు నిర్వహించే సందర్భంలో ముందస్తు అనుమతులు తీసుకుని, నిర్ణయించిన మార్గాల్లో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ర్యాలీలు,జూలూసుల సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించుకోవాలని తెలిపారు.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్‌లు, డీజేలు,ఇతర పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించకూడదని సూచించారు. చిన్నారులు,వృద్ధులు, విద్యార్థులు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు, పాటలు,నినాదాలకు దూరంగా ఉండాలని, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని కోరారు.యువత ముఖ్యంగా శాంతి,క్రమశిక్షణతో వ్యవహరించి ఎలాంటి గొడవలు,వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.పండుగ కార్యక్రమాల సమయంలో మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ర్యాలీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.పండుగ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు.కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు,పుకార్లు సృష్టించే అవకాశం ఉందని,ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అటువంటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని కోరారు. ఏదైనా సమాచారం నిజమా,కాదా అనే విషయాన్ని స్థానిక పోలీసులను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్ 112, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి,మత ఘర్షణలు జరిగేలా లేదా శాంతిభద్రతల సమస్యలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నిరంతరం నిఘా ఉంచాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు.శాంతి,సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో మీలాద్-ఉన్-నబీ పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,రామగుండం సీఐ కృష్ణ కుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్,ఆర్ఐ రమేష్, పెద్దపల్లి ఎస్ఐ నరేష్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ చంద్రశేఖర్,చెన్నూర్ టౌన్ ఎస్ఐ శ్యామ్ పటేల్,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**






**ఆదిలాబాద్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 24):**

అదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విమానాశ్రయం ఏర్పాటులో భాగంగా భూ సేకరణ తదితర అంశాల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలీన గ్రామాలు తదితర ప్రాంతాల్లో భూ సేకరణ, సామాజిక ప్రభావ అంచనా సర్వే పూర్తి చేయడంపై చర్చించారు. రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తూ, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, స్పష్టమైన సమాచారంతో పారదర్శకంగా పనులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ల్యాండ్ సర్వేర్ ఏడీ ప్రభాకర్, ఆర్డీఓ జగదీశ్వర్, ఇరిగేషన్ ఎస్ఈ ప్రభుకళ్యాణ్, అలాగే సంబంధిత శాఖల అధికారులు, తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లు అందకా.. పనులు సాగక

## 10 ఏళ్లుగా అసంపూర్తిగా పనులు.. గ్రామస్తులకు తప్పని ఇబ్బందులు



**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్ (ఆగస్టు 24):**

నార్నూర్ మండలంలోని బాబేఝరీ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు గత పదేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. సుమారు రూ.13 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనుమతులు మంజూరైనా, చేసిన పనులకు బిల్లులు అందకపోవడంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తికాకపోవడంతో గ్రామసభలు నిర్వహించేందుకు, పంచాయతీకి సంబంధించిన అధికారిక సమావేశాలు, ప్రజలకు అవసరమైన ఇతర పనులు చేపట్టేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీగా ఏర్పడినప్పటికీ సరైన కార్యాలయ భవనం లేకపోవడం వల్ల పాలనాపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయని తెలిపారు. గత పదేళ్లుగా భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ నిధులు సైతం వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యదర్శి సిడాం సుధాకర్ అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను పరిష్కరించి, అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

- అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు
- సర్పంచ్ తోడసం రేణుక నాగోరావు

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్ (ఆగస్టు 24):**

నార్నూర్ మండలంలోని మాన్కపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ తొడసం రేణుక నాగోరావ్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెస్రం రూపదేవ్ పటేల్, నానాజీ, మోతిరాం, చందర్శవ్, నాగోరావ్, భీంరావు, దేవరావు, సీతారాం, దేవుబాయి తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ బోర్డు సమావేశం

**పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్**

**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24,**


సికింద్రాబాద్, కంటోన్మెంట్ బోర్డు జనరల్ బాడీ సమావేశం ఈరోజు బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని కంటోన్మెంట్ అభివృద్ధికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తాను నియోజకవర్గంలో నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట చేపట్టి పలు సమస్యలను గుర్తించానని, ముఖ్యంగా బోర్డు పరిధిలోని అన్ని వార్డులలో ఎక్కడికక్కడ చెత్తతో నిండి దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే క్లీన్ కంటోన్మెంట్ లక్ష్యంగా మిషన్ చేపట్టాలని సూచించారు. బ్రిగేడియర్, సి ఇ ఓ, నామినేటెడ్ మెంబర్ లు కూడా ఎమ్మెల్యే సూచనతో ఏకీభవించి వెంటనే క్లీన్ కంటోన్మెంట్ మిషన్ చేపడదామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి యు హెచ్ పి సి ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, రెండు చోట్ల ఎన్ ఓ సి లు కూడా బోర్డు మంజూరు చేసిందని, మిగిలిన వాటికి కూడా ఎన్ ఓ సి లను త్వరగా ఇస్తే వాటి నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరిన 303 కోట్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములకు మరో 35 కోట్ల రూపాయలను ఇస్తుందని వాటితో నియోజకవర్గంలో నాలాలు, డ్రైనేజీలను అభివృద్ధి చేసి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని బోర్డు సమావేశంలో చెప్పారు. ఈ సమావేశంలో సి ఇ ఓ అరవింద్ కుమార్ ద్వివేది, నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద, బోర్డు అధికారులు పాల్గొన్నారు.



# ట్రంప్ సంచలన నిర్ణయం

**కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు..**

అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు.కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు.ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.



# మోదీ వల్లే వాణిజ్య బంధం బలపడింది

న్యూఢిల్లీ, ఆగస్టు 24:
ప్రధాని నరేంద్ర మోదీపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన వల్లే భారత్, రష్యా మధ్య వాణిజ్య బంధం బలపడిందని తెలిపారు. అలాగే వ్యాపారం కూడా వృద్ధి చెందిందని చెప్పారు. సోమవారం రాజధాని మాస్కోలో అధ్యక్షుడు పుతిన్‌తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుతిన్‌పై విధంగా స్పందించారు. త్వరలో ప్రధాని మోదీతో భేటీ అవుతానని పుతిన్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను పుతిన్ గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ, పార్లమెంటరీ, ఆర్థిక రంగాల్లో సహకారం విస్తరించిందని వివరించారు. ఈ ఏడాది మన వాణిజ్య టర్నోవర్ పెరిగిందని పేర్కొన్నారు. గతేడాది కాస్త తగ్గిందని.. కానీ ఈ ఏడాది పెరుగుతోందన్నారు. అందుకు రష్యా, భారత్ సంబంధాల అభివృద్ధికి వ్యక్తిగతంగా శ్రద్ధ వహిస్తున్న ప్రధాని మోదీయే కారణమని పుతిన్ అభిప్రాయపడ్డారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత ప్రధానితో భేటీ అయ్యే అవకాశం ఉందని పుతిన్ తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం వెంటనే ఇవ్వాలి





**హైదరాబాద్, జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 24:**

- **ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్**
- **రైతులతో కలిసి సచివాలయానికి చేరుకుని వ్యవసాయ మంత్రికి వినతిపత్రం**

గత ఏడాది ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పంట నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతులతో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్.. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందిస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిందని, అయితే హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బాధిత రైతులకు పరిహారం అందకపోవడం ఆవేదనకరమని పాయల్ శంకర్ పేర్కొన్నారు.వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులు నష్టపోవడంతో అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఉన్నారని, తదుపరి పంట సాగుకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని కేవలం ప్రకటనకే పరిమితం చేయకుండా, వెంటనే నిధులు విడుదల చేసి నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తక్షణమే అమలు చేయాలని పాయల్ శంకర్ కోరారు. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు, కరువు తదితర కారణాలతో పంటలు నష్టపోయే రైతులకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కల్పించేందుకు పంటల బీమా పథకం ఎంతో అవసరమని అన్నారు. ఫసల్ బీమా అమలు ద్వారా రైతులకు పంట నష్ట సమయంలో బీమా రక్షణ లభిస్తుందని, దీనిపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.రైతులతో కలిసి సచివాలయం బయట నినాదాలు చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, పంట నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఆదిలాబాద్ జిల్లా రైతులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, నష్టపోయిన ప్రతి రైతుకు అర్హత మేరకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డయాబెటిస్ ఉన్నవారు సీతాఫలం తినవచ్చా?



ఇంటర్నెట్ డెస్క్: సీతాఫలం.. తియ్యటి రుచితో ఉండే ఈ పండులో శరీరానికి అవసరమైన పలు పోషకాలు ఉంటాయి. విటమిన్-సి, విటమిన్-బి6, పీచు పదార్థం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు కూడా ఇందులో ఉంటాయి. సీతాఫలం తినడం వల్ల శరీరానికి కొన్ని పోషకాలు అందుతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా తోడ్పడవచ్చు. అయితే సీతాఫలంలో సహజ చక్కెర, కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి.

**మధుమేహం ఉన్నవారు సీతాఫలం తినవచ్చా?**


మధుమేహం ఉన్నవారికి సీతాఫలం తినాలా వద్దా అనే సందేహం సాధారణంగా ఉంటుంది. సీతాఫలం గ్లైసెమిక్ ఇండెక్స్ సుమారు 54--55 మధ్య ఉంటుందని చెబుతారు. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే మధుమేహం ఉన్నవారు సీతాఫలాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందని చెప్పలేం. అయితే మితంగా తీసుకోవడం ముఖ్యం. ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది.

**ఎంత మోతాదులో తినాలి?**

మధుమేహం ఉన్నవారు సీతాఫలాన్ని తినేటప్పుడు పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకేసారి రెండు సీతాఫలాలు తినడం కంటే తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. అలాగే ఆ రోజులో తీసుకునే ఇతర కార్బోహైడ్రేట్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సీతాఫలాన్ని ఎక్కువగా తింటే ఇందులోని కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర కారణంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగవచ్చు. అధికంగా తినడం వల్ల అదనపు కేలరీలు చేరి బరువు పెరగడానికి కూడా అవకాశం ఉంటుంది.

# మార్కెట్‌లో రెండు రకాల పనీర్‌లు ఉంటాయని తెలుసా..





భారతీయ వంటకాల్లో పనీర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రోటీన్‌తోపాటు కాల్షియం వంటి పోషకాలను అందించే పనీర్‌ను చాలామంది క్రమం తప్పకుండా తీసుకుంటారు. అయితే మార్కెట్‌లో ఫ్రెష్ పనీర్‌కు ప్రత్యామ్నాయంగా అనలాగ్ పనీర్ కూడా లభిస్తోంది. రెండూ చూడడానికి, రుచి, ఆకృతిలో దాదాపు ఒకేలా కనిపించినప్పటికీ, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై ప్రభావంలో గణనీయమైన తేడాలు ఉంటాయి. అందువల్ల పనీర్ కొనుగోలు చేసేటప్పుడు అది నిజమైన పాలతో తయారైనదా లేదా అనలాగ్ పనీరా అనే విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. సాధారణంగా ఫ్రెష్ పనీర్‌ను ఆవు పాలతో తయారు చేస్తారు. దీనికి విరుద్ధంగా అనలాగ్ పనీర్‌లో కూరగాయల కొవ్వులు, వెజిటబుల్ ఆయిల్స్, పాలు లేదా పాల పదార్థాలు, స్టార్చ్‌లు, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు, ఇతర యాడిటివ్స్ వంటి పదార్థాలను ఉపయోగించి పనీర్‌లా కనిపించేలా తయారు చేస్తారు. తయారీదారుని బట్టి ఉపయోగించే పదార్థాల పరిమాణం మారుతుంది. అందువల్ల అనలాగ్ పనీర్‌కు ఒకే విధమైన స్థిరమైన పోషక విలువ ఉండదు.

**పోషక విలువలు ఎలా ఉంటాయి..**

భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ప్రకారం 100 గ్రాముల ఫ్రెష్ పనీర్‌లో సుమారు 265 కేలరీలు, 18.3 గ్రాముల ప్రోటీన్, 20.8 గ్రాముల కొవ్వు, 1.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. అలాగే సుమారు 480 మిల్లీగ్రాముల కాల్షియం, 290 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 0.2 మిల్లీగ్రాముల ఐరన్, 22 మిల్లీగ్రాముల సోడియం, 0.8 మిల్లీగ్రాముల జింక్ లభిస్తాయి. అనలాగ్ పనీర్‌లో మాత్రం తయారీ విధానాన్ని బట్టి పోషక విలువలు మారుతాయి. అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం 100 గ్రాముల అనలాగ్ పనీర్‌లో సుమారు 250 నుంచి 320 కేలరీలు, 6 నుంచి 15 గ్రాముల ప్రోటీన్, 18 నుంచి 25 గ్రాముల కొవ్వు, 5 నుంచి 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 100 నుంచి 400 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటాయి. అంటే ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే అనలాగ్ పనీర్‌లో ప్రోటీన్ పరిమాణం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. ఫ్రెష్ పనీర్ తయారీ ప్రక్రియ తక్కువగా ప్రాసెస్ చేసిందిగా ఉండటంతో కేసిన్, వెయ్ వంటి పాల ప్రోటీన్లు అందుతాయి. అందువల్ల ప్రోటీన్ అవసరం ఉన్నవారికి ఫ్రెష్ పనీర్ మెరుగైన ఎంపికగా ఉంటుంది. తక్కువ పరిమాణంలో తీసుకున్నా ప్రోటీన్ కారణంగా ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

**అనలాగ్ పనీర్‌తో ప్రతికూల ప్రభావాలు..**


అనలాగ్ పనీర్ తక్కువ ధర, ఒకే విధమైన ఆకృతి, ఎక్కువకాలం నిల్వ ఉండే లక్షణాల కారణంగా మార్కెట్‌లో ఉపయోగంలో ఉంది. అయితే ఇందులో ఎక్కువగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉండే అవకాశం ఉండటంతో ఫ్రెష్ పనీర్‌తో పోలిస్తే పోషక విలువ తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్ సాంద్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను తరచూ తీసుకోవడం వల్ల కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. తయారీ విధానాన్ని బట్టి ఇందులో సోడియం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అలాగే సూక్ష్మపోషకాల సాంద్రత తక్కువగా ఉండటం వల్ల ఇది పోషకపరంగా ఫ్రెష్ పనీర్ కంటే తక్కువ స్థాయిలో ఉంటుంది. ప్రోటీన్ తక్కువగా ఉంటే కడుపు నిండిన భావన కూడా తగ్గి, ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. అనలాగ్ పనీర్‌ను గుర్తించడానికి ముందుగా ప్యాకెట్‌పై ఉన్న పదార్థాల జాబితాను పరిశీలించాలి. వెజిటబుల్ ఫ్యాట్స్, ఆయిల్స్, స్టార్చ్‌లు, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు వంటి పదార్థాలు ఉన్నాయా అనేది చూడాలి. కేవలం పనీర్ రంగు లేదా ఆకృతిని చూసి అది ఫ్రెష్ పనీర్ అని నిర్ణయించకూడదు.

**ఆకృతిలో తేడాలు..**

ఆకృతిలో కూడా కొంత తేడా కనిపిస్తుంది. అనలాగ్ పనీర్ సాధారణంగా కొంత గట్టిగా, ఎక్కువ ఎలాస్టిక్‌గా ఉంటుంది. వండినప్పుడు కూడా సులభంగా తన ఆకృతిని కోల్పోకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఫ్రెష్ పనీర్ మాత్రం మరింత సహజమైన, తాజా రుచిని కలిగి ఉంటుంది. వీలైనంత వరకు రోజూ పాల ఉత్పత్తులు తయారు చేసే నమ్మకమైన డెయిరీలు లేదా విశ్వసనీయ వనరుల నుంచి పనీర్‌ను కొనుగోలు చేయాలి. బరువు తగ్గడం లేదా ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవారికి కూడా ఫ్రెష్ పనీర్ ఉపయోగకరమైన ఎంపికగా ఉంటుంది. ఇందులో ఉండే అధిక-నాణ్యత ప్రోటీన్ కండరాల పునరుద్ధరణకు తోడ్పడుతుంది. తక్కువ పరిమాణంలో తీసుకున్నా ప్రోటీన్ కారణంగా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అయితే మొత్తం కేలరీలు, కొవ్వు పరిమాణం, తీసుకునే పరిమాణం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అనలాగ్ పనీర్ విషయంలో మాత్రం దాని కచ్చితమైన పోషక విలువ తయారీదారు ఉపయోగించిన పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ప్యాకెట్‌పై ఉన్న ఫుడ్ లేబుల్‌ను పూర్తిగా చదివిన తర్వాతే కొనుగోలు చేయడం మంచిది. కేవలం తక్కువ ధర లేదా ఎక్కువకాలం నిల్వ ఉండటం వంటి కారణాలతో దానిని తరచూ తీసుకోవడం కంటే, అందులో ఉపయోగించిన పదార్థాలను పరిశీలించడం ముఖ్యం.

**వివరాలను పరిశీలించాలి..**

పిల్లలు, క్రీడాకారులు, వృద్ధులు, ఎక్కువ ప్రోటీన్ అవసరమయ్యే వారు, అనారోగ్యం నుంచి కోలుకుంటున్న వారు తదితర వర్గాలకు ఫ్రెష్ పనీర్ మెరుగైన ఎంపికగా నిలుస్తుంది. ముఖ్యంగా పెరుగుతున్న వయసులో ఉన్నవారు లేదా ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉండే వారు ఫ్రెష్ పనీర్‌ను ఎంచుకోవడం మంచిది. ఫ్రెష్ పనీర్, అనలాగ్ పనీర్ రెండూ ఒకేలా కనిపించినప్పటికీ వాటి తయారీ విధానం, ప్రోటీన్, కొవ్వు, కాల్షియం వంటి పోషకాల పరిమాణం భిన్నంగా ఉంటుంది. అందువల్ల పనీర్ కొనుగోలు చేసే ముందు లేబుల్‌ను చదవడం, పదార్థాలను పరిశీలించడం, విశ్వసనీయ వనరుల నుంచి కొనుగోలు చేయడం చాలా ముఖ్యం. రోజువారీ ఆహారంలో పనీర్‌ను చేర్చుకునే వారు సాధ్యమైనంత వరకు ఫ్రెష్ పనీర్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అధిక ప్రాసెసింగ్‌కు గురైన ప్రత్యామ్నాయాలను తగ్గించవచ్చు.



# మిస్ యూనివర్స్ వేదికను సుస్మితా సేన్ తో పంచుకోవడంపై ఊర్వశి రౌతేలా ఎమోషనల్


నటి, మాజీ అందాల రాణి ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచారు. మిస్ యూనివర్స్ ఇండియా పోటీలకు ఆమె వరుసగా నాలుగోసారి న్యాయనిర్ణేతగా వ్యవహరించి ప్రత్యేకతను చాటుకున్నారు. అయితే, ఈసారి ఈ కార్యక్రమం ఆమెకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకం అయింది. తన కెరీర్ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన, తన గురువుగా భావించే సుస్మితా సేన్‌తో వేదిక పంచుకోవడంతో ఊర్వశి భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా తన గురువు సుస్మితా సేన్‌తో ఉన్న అనుబంధాన్ని ఊర్వశి పంచుకున్నారు. “నా మొదటి మెంటర్, నా గురువు, మన దేశపు తొలి మిస్ యూనివర్స్ సుస్మితా సేన్‌తో ఈ క్షణాలను పంచుకోవడం అనంతమైన ఆనందాన్ని ఇస్తోంది. నాకు ఎగరడానికి రెక్కలిచ్చిన మహిళ ఆమె. సాధారణంగా ఆమె ఎవరికీ అలా చేయరు, కానీ నా పట్టాభిషేకం రోజున స్వయంగా ఆమే నాకు కిరీటాన్ని అలంకరించారు. అది నా జీవితంలో అత్యంత మధురమైన, మరచిపోలేని క్షణాల్లో ఒకటి” అంటూ ఊర్వశి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.సుస్మితా సేన్ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ఊర్వశి తెలిపారు. “ఆమె నాపై ఎందుకు అంత నమ్మకం ఉంచిందో ఇప్పటికీ ఆశ్చర్యంగా ఉంటుంది. కానీ కొన్ని ఆశీర్వాదాలకు వివరణలు ఉండవేమో, వాటిని ఆస్వాదించాలి అంతే. దేవుడికి, నా తల్లిదండ్రులకు, కుటుంబానికి, అభిమానులకు, ముఖ్యంగా నా గురువు సుస్మితకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నా కృతజ్ఞతను మాటల్లో చెప్పలేను. కొన్ని కలలు నెరవేరతాయి, మరికొన్ని ఊహకు మించి ఉంటాయి. ఇది రెండో కోవకు చెందింది” అని ఆమె ఉద్వేగంగా మాట్లాడారు.ఇక ఈ కార్యక్రమంలో ఊర్వశి ధరించిన త్రివర్ణ పతాకం గౌను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని గురించి ఆమె మాట్లాడుతూ, “వరుసగా నాలుగోసారి మిస్ యూనివర్స్ ఇండియాకు జడ్జిగా వ్యవహరించడం ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించినట్లు మా టీమ్ చెప్పింది. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ‘నేను ఇండియన్’ అని చెప్పాను. ఇప్పుడు ఈ త్రివర్ణ పతాక గౌనులో మిస్ యూనివర్స్ ఇండియాకు జడ్జిగా వ్యవహరిస్తుంటే, ఆ మాటలకు మరింత అర్థం చేకూరినట్లు అనిపిస్తోంది. భారతీయురాలిగా పుట్టినందుకు గర్వపడుతున్నాను” అని ఊర్వశి తన దేశభక్తిని చాటుకున్నారు.





# మహిళల ఏపీఎల్‌కు వేళాయె..


ఆంధ్రప్రదేశ్‌లో మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2026కు సర్వం సిద్ధమైంది. ఈ లీగ్‌లో తొలి అడుగుగా క్రీడాకారిణుల వేలం ప్రక్రియ ఆగస్టు 25, మంగళవారం విజయవాడలో జరగనుంది. రాష్ట్రంలో పూర్తిస్థాయి ఫ్రాంచైజీ ఫార్మాట్‌లో మహిళల టీ20 లీగ్ నిర్వహించడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ వేలంలో మొత్తం 191 మంది క్రీడాకారిణులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అమరావతి ఇ-ఛాంపియన్స్, రాయలసీమ జెన్ స్టార్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్, గోదావరి గోల్డెన్ ఈగల్స్ పేరుతో నాలుగు ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొననున్నాయి. ప్రతి ఫ్రాంచైజీ గరిష్టంగా రూ. 15 లక్షల పర్స్‌తో బరిలోకి దిగనుండగా, కనీసం రూ. 13.5 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్కో జట్టులో 18 నుంచి 20 మంది క్రీడాకారిణులను ఎంపిక చేసుకోవాలి.వేలం కోసం క్రీడాకారిణులను రెండు గ్రేడ్‌లుగా విభజించారు. భారత జట్టుకు, డబ్ల్యూపీఎల్‌కు ప్రాతినిధ్యం వహించిన వారితో పాటు సీనియర్, అండర్-23 రాష్ట్ర స్థాయి క్రీడాకారిణులను గ్రేడ్-ఏలో చేర్చారు. వీరి కనీస ధర రూ. 50,000గా నిర్ణయించారు. ఇక జిల్లా, జోనల్ స్థాయిలో ఆడిన క్రీడాకారిణులను గ్రేడ్-



బిలో ఉంచి, వారి కనీస ధరను రూ. 30,000గా ఖరారు చేశారు.ఇటీవల జరిగిన ఫ్రాంచైజీల బిడ్డింగ్‌లో ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ అత్యధికంగా రూ. 89 లక్షలకు అమరావతి ఇ-ఛాంపియన్స్ జట్టును దక్కించుకుంది. భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను ఈ టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ ఆక్షనీర్ శ్వేతా బాల్ ఈ వేలాన్ని నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు జరగనున్న ఈ టోర్నమెంట్‌లోని మ్యాచ్‌లన్నీ మంగళగిరిలోని ఏసీఏ స్టేడియం వేదికగా జరగనున్నాయి.

# హాకీ ప్రపంచ కప్: సెమీస్ రేసు నుంచి భారత్ ఔట్

ఇంటర్నెట్ డెస్క్: 2026 పురుషుల హాకీ వరల్డ్ కప్‌లో భారత్‌కు షాక్ తగిలింది. సోమవారం పూల్-ఈ చివరి మ్యాచ్‌లో అర్జెంటీనా చేతిలో భారత్ 3-5 తేడాతో ఓటమి పాలైంది. దీంతో టీమిండియా సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. పూల్-ఈలో భారత్ చివరి స్థానంతో సరిపెట్టుకుంది. మ్యాచ్ ఆరంభమైన 39 సెకన్లకే అర్జెంటీనాకు జోక్విన్ టొస్కానీ గోల్ అందించాడు. కొద్దిసేపటికే నికోలస్ డి లా టొర్రే మరో గోల్ చేసి అర్జెంటీనా ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. అయితే భారత్ వెంటనే పుంజుకుంది. సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేయడంతో ఆధిక్యం 2-1కి తగ్గింది. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది.మూడో క్వార్టర్‌లో అర్జెంటీనా మరోసారి భారత్‌పై ఒత్తిడి పెంచింది. టొమాస్ డొమెనే వరుసగా రెండు గోల్స్ చేసి అర్జెంటీనా ఆధిక్యాన్ని 4-1కి చేర్చాడు. నాలుగో క్వార్టర్‌లో లూకాస్ టొస్కానీ మరో గోల్ చేయడంతో అర్జెంటీనా 5-1తో నిలిచింది. మ్యాచ్ చివరి రెండు నిమిషాల్లో భారత్ అద్భుతంగా పోరాడింది. సుఖ్‌జీత్ సింగ్ మరో గోల్ చేయగా, హార్దిక్ సింగ్ కూడా గోల్ సాధించాడు. దీంతో స్కోరు 5-3కి చేరింది. అయితే అప్పటికే సమయం




పూర్తవడంతో భారత్ ఓటమి తప్పలేదు. చివరి క్షణాల్లో చేసిన ఈ రెండు గోల్స్ కేవలం ఓదార్పుగానే మిగిలాయి.

**సెమీస్ ఆశలు గల్లంతు..**

పూల్-ఈలో అర్జెంటీనాతో ఓటమితో భారత్ సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. టోర్నీలో కొత్త ఫార్మాట్ ప్రకారం పూల్-జులో అగ్రస్థానంలో నిలిచే రెండు జట్లు మాత్రమే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక భారత్ ఏడో స్థానం కోసం జరిగే మ్యాచ్‌లో సహ ఆతిథ్య దేశం బెల్జియంతో తలపడనుంది. శుక్రవారం ఈ మ్యాచ్ జరగనుంది. సెమీఫైనల్ లక్ష్యంతో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు అర్జెంటీనా ఇచ్చిన షాక్‌తో ప్రపంచకప్ పతక ఆశలు దూరమయ్యాయి.

## SPORTS

# శ్రీలంక ప్లేయర్‌తో గొడవ.. యశస్వి జైస్వాల్‌పై ఐసీసీ చర్యలు




భారత బ్యాటర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండో మధ్య మైదానంలో చోటు చేసుకున్న వాగ్వాదంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చర్యలు తీసుకుంది. కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు జరిగిన ఘటనకు సంబంధించి ఇద్దరు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. అంతేకాకుండా ఇద్దరి ఖాతాల్లోనూ ఒక్కో డీమెరిట్ పాయింట్ జత చేసింది. ఇద్దరూ ఐసీసీ ప్లేయర్స్ అండ్ ప్లేయర్ సపోర్ట్ పర్సనల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు ఐసీసీ వెల్లడించింది.

అసలేం జరిగిందంటే?

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్‌లో అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ ఔటయ్యాడు. అనంతరం జైస్వాల్ పెవిలియన్‌కు వెళ్తుండగా.. ఫెర్నాండో ఏవో వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన యశస్వి.. ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో తలకు తగిలింది. పరిస్థితి చేయిదాటిపోయేలా ఉండటంతో లంక కెప్టెన్ ధనంజయ డిసెల్వా, వైస్ కెప్టెన్ కమిందు మెండిస్‌తో పాటు ఇతర ప్లేయర్లు, అంపైర్లు జోక్యం చేసుకుని ఇద్దరినీ దూరంగా తీసుకెళ్లారు. దీంతో గొడవ సద్దుమణిగింది. కాగా ఇద్దరూ తమ తప్పును అంగీకరించడంతో ఎలాంటి విచారణ లేకుండా ఐసీసీ శిక్ష ఖరారు చేసింది. అయితే ఈ ఇద్దరి పైగా సంవత్సరం కాలంగా ఎలాంటి పనిష్మెంట్లు లేకపోవడం గమనార్హం.

Published and Owned by... CEO: Tudum Padmavathi, Editor: Tudum Jeetender, Registration No. UDYAM-KR-02-0005137: Published at: Kawal, Jannaram, Mancherial - 504 205, Phone No: +91 8500 789 798: website : www. Janmpowerjournalist.online